ప్రజాశక్తి

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

విఎంసిలో దొంగలుపడ్డారు!

- గోప్యంగా ఉండాల్సిన రికార్డులు ప్రజాప్రతినిధుల కార్యాలయాల్లోకి
- రూ.26 కోట్ల పెండింగ్ బిల్లులు సాధారణ నిధుల నుండి డ్రా ?

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థలో కూడా దొంగలపడ్డారు. ఈ దొంగలు ఎవరో కాదు ప్రజల ఓట్లతో గెలిచి, వారికి సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులే. ఈ వ్యవహారంలో ఓ మంత్రి పాత్ర కూడా ఉన్నట్లు తెలిసింది. విజయవాడ నగర పాలక సంస్థ అకౌంట్స్ పుస్తకాలను (రికార్డులు) సంబంధిత అధికారుల ద్వారా కొందరు ప్రజా ప్రతినిధులు తమ కార్యాలయాలకు తెప్పించుకొని బినామీల పేరుతో, సివిల్ కాంట్రాక్టర్లతో వారు చేయించిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను డ్రా చేయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక భారీ స్థాయిలో ముడుపులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. పలువురి కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులకు సంబంధించి కూడా కోట్లాది రూపాయలను డ్రా చేయించే పనిలో కొందరు ప్రజాప్రతినిధులు బిజీగా ఉన్నట్లు తెలిసింది. 2022 నుంచి ఇప్పటి వరకు జరిగిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి సుమారు రూ.26 కోట్ల మేర పెండింగ్ బిల్లులను నిబంధనలకు విరుద్ధంగా విఎంసి సాధారణ నిధులు (జనరల్ ఫండ్స్) నుండి డ్రా చేయించినట్లు తెలిసింది. ఇటువంటి వ్యవహారాలు విఎంసి చరిత్రలో ఎన్నడూ జరగలేదని పలువురు సీనియర్ కార్పొరేటర్లు చెబుతున్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం...విఎంసికి చెందిన ఆర్థిక పరమైన జమా ఖర్చులకు సంబంధించిన రికార్డులు, జరిగిన వివిధ అభివృద్ధి పనులకు ఎంతెంత జమ చేశారనే వివరాలను విఎంసి కౌన్సిల్, స్థాయీ సంఘం (స్టాండింగ్ కమిటీ) సమావేశాల్లోగానీ విఎంసి కమిషనర్, ఇతర ఉన్నత స్థాయి అధికారులతో మేయర్ నిర్వహించే ప్రత్యేక సమావేశాల్లోగానీ వెల్లడించాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు కొందరు ప్రజాప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా విఎంసి రికార్డులను తమ కార్యాలయాలకు తెప్పించుకుని వ్యవహారాలు నడుపుతున్నట్లు తెలిసింది. ఈ రికార్డులు బటయకు వెళ్లడం నేరమని పలువురు కార్పొరేటర్లు, అధికారులు చెబుతున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులు, సందర్భాల్లో తప్ప సంబంధిత శాఖామంత్రి వద్దకు కూడా అకౌంట్స్ విభాగం అధికారి ఒక్కరే ప్రత్యేకంగా ఈ రికార్డులను తీసుకెళ్లి చూపడానికి కూడా వీలుండదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు కొందరు ప్రజాప్రతినిధులు సంబంధిత విభాగం అధికారి నుంచి సమాచారం రాబట్టి విఎంసి ఉన్నతాధికారిపై వత్తిడి తీసుకొచ్చి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పనులు చక్కబెట్టుకుంటున్నట్లు తెలిసింది. విఎంసి అభివృద్ధిని గాలికొదిలేసిన ప్రజాప్రతినిధులు తమ సొంత వ్యవహారాల్లో తలమునకలవుతూ చివరకు విఎంసి ఖజానాకూ కన్నం వేసే పరిస్థితికి దిగజారుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారాలను ఎప్పటికప్పుడు కట్టడి చేయాల్సిన మేయర్, పాలకవర్గం, కమిషనర్ చేష్టలుడికి చూస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

12 మంది చిన్నారులకు అస్వస్థత

- అంగన్వాడీ కేంద్రంలో ఘటన
- సకాలంలో రాని 108 వాహనం
- ఆటోల్లో మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలింపు



ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఓ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తిని 12 మంది చిన్నారులు తీవ్ర అస్వస్థత గురైన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎ.కొండూరు సెక్టార్లో గల చీమలపాడు పెద్దతండా అంగన్వాడీ కేంద్రంలో చోటుచేసుకుంది. చిన్నారుల తల్లిదండ్రుల కథనం ప్రకారం... ప్రతిరోజూ మాదిరిగానే గురువారం తమ పిల్లలను తల్లిదండ్రులను అంగన్వాడీ కేంద్రానికి పంపారు. ఈ కేంద్రానికి రోజూ 20 మంది వస్తుండగా, గురువారం 18 మంది హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రం ఆయా (కార్యకర్త శిక్షణాల్లో ఉన్నందున) ఉదయం 10.30 గంటలకు చిన్నారులకు గుడ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం పప్పుతో భోజనం పెట్టారు. భోజనం చేసిన గంట తర్వాత పలువురు చిన్నారులకు వాంతులు విరోచనాలయ్యాయి. దీంతో మధ్యాహ్నం 3.30 గంటలకు చిన్నారులను ఇళ్లకు పంపారు. ఇళ్లకు వెళ్లిన తర్వాత కూడా వాంతులు వీరేచనాలు కొనసాగడంతోపాటు కడుపునొప్పితో బాధపడ్డారు. దీంతో చీమలపాడులోని ఓ ఆర్ఎంపి వైద్యునికి పిల్లల తల్లిదండ్రులు చూపించారు. ఆర్ఎంపి సూచన మేరకు అస్వస్థతకు గురైన 12 మంది చిన్నారులను ఆటోల్లో మైలవరంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిలో భూక్యా మోక్షిత, గుగ్గులోతు సాయి దినేష్, జరబల యుహాన్, భూక్యా సతీష్ కుమార్, అజ్మీర లాస్యశ్రీ, గుగ్గులోతు మాధుర్య, జరబల షాన్వి, జరబల జస్వంత్ దత్త, అజ్మీర తేజేష్, అజ్మీర చరిత శ్రీ, అజ్మీర రిషిత్, అజ్మీర ఉదయశ్రీ ఉన్నారు. వీరంతా మూడు నుండి ఐదేళ్ల వయసులోపు వారే.

సకాలంలో రాని 108 వాహనం : ఆటోల్లోనే పిల్లల తరలింపు

చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు 108 వాహనానికి ఫోన్ చేశారు. అయినా సకాలంలో రాకపోవడంతో చిన్నారులను ఆటల్లోనే మైలవరం ఆస్పత్రికి తరలించారు. ఒకపక్క బర్డ్ ఫ్లూతో ప్రజలు ఆందోళన చెందుతుంటే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కోడిగుడ్లు ఎందుకు పెడుతున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అస్వస్థతకు గురైన 12 మంది చిన్నారులు ఒకే ప్రాంతానికి చెందిన గిరిజన పిల్లలు కావడంతో తండాలో ఆందోళన నెలకొంది. చిన్నారుల తల్లిదండ్రుల రోదనలతో పెద్దతండా (మిగతా 2లో)

మైలవరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స

ప్రజాశక్తి - మైలవరం : అస్వస్థతకు గురై మైలవరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుత్ను చిన్నారులకు డాక్టర్ జయప్రకాష్ వారికి చికిత్స అందిస్తున్నారు. చిన్నారులకు ఎటువంటి ప్రమాదంలేదని, పరిశీలనలో ఉంచామని డాక్టర్ తెలిపారు.

ఎంఎల్ఎ కొలికపూడి పరామర్శ

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను తిరువూరు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు గురువారం రాత్రి పరామర్శించారు వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని వారికి సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.

చిన్నారులకు మెరుగైన వైద్యం : ఎంపి శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తిని అస్వస్థతకు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వైద్యులకు సూచించారు. ఢిల్లీలో ఉన్న ఆయన...ఎన్టీఆర్ జిల్లా డిఎంహెచ్ఓ సుహాసిని, మైలవరం ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ జయప్రకాష్‌తో ఫోన్లో మాట్లాడారు. చిన్నారుల అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.



జిబిఎస్ వ్యాధి బారిన పడిన వ్యక్తిని పరీక్షిస్తున్న ఇఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది

వార్త మెయిన్‌లో

ఎన్‌టిటిపిఎస్ కార్మికుడికి జిబిఎస్ వ్యాధి నిర్ధారణ

- విజయవాడ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స
- ఇఎస్ఐ ద్వారా లక్షల విలువైన మందులు అందజేత
- వెంటనే స్పందించిన ఇఎస్ఐ సిబ్బందికి కార్మిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ అభినందన

నేడు రెడ్ బుక్స్ డే

'రాజ్యం - విప్లవం'పై అధ్యయనం

ప్రజాశక్తి - విజయవాడ : రెడ్ బుక్స్ డే సందర్భంగా లెనిన్ ప్రసిద్ధ రచన "రాజ్యం - విప్లవం'పై ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యాన శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ బాలోత్సవం భవనం 2వ అంతస్తులో అధ్యయనం జరుగుతుంది. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ కె.హరికిషోర్ సమన్వయం చేసే ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు. ఈ పుస్తకంలో ముఖ్యమైన కొటేషన్లు, ఆ పుస్తకంపై ప్రముఖుల అభిప్రాయాలతో ఏర్పాటు చేసే ప్రదర్శనను ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు బి.ఆర్.తులసీరావు ప్రారంభిస్తారు.

ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం ఉధృతం

- పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు విస్తృత మద్దతు
- గ్రూపులు, అలకల మధ్య ఆలపాటి ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ : ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఎన్నికల తేదీ దగ్గర పడడంతో పోటీలో ఉన్న ప్రధాన అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. 25 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నా పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. తమకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కరపత్రాలు, గ్రూపు సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి వాట్సప్, ఎస్ఎంఎస్, పేస్‌బుక్, యుట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ తదితర రూపాల్లో సోషల్ మీడియా వేదికగా విస్తృత స్థాయిలో ప్రచారం సాగుతోంది. ఎన్‌టిఆర్ జిల్లాలో 78,063 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా, వీరిలో 45,425 మంది పురుషులు, 32,625 మంది మహిళా ఓటర్లు కాగా, 13 మంది ఇతరులు ఉన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమయ్యే వివిధ ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, యువజన, విద్యార్థి, మహిళా తదితర సంఘాల బలపరచని పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు ప్రణాళికా బద్ధంగా అవిశ్రాంతంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. ఆయా సంఘాల వారు లక్ష్మణరావు విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. దాదాపు అన్ని తరగతుల ఉద్యోగులు లక్ష్మణరావుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. అంతేగాక వారే ముందుండి ప్రచారం చేస్తున్నారు. మేధావిగా, అలుపెరగని పోరాట యోధుడిగా, శాసనమండలి వేదికగా అన్ని తరగతుల ప్రజల సమస్యలపై 14 ఏళ్ల కాలంలో గళమెత్తుతూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న లక్ష్మణరావు మళ్లీ గెలుపొంది ప్రజాగొంతుకగా నిలవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు స్వచ్ఛందంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అభ్యర్థి ఆలపాటి రాజా అర్థ, అంగబలం, ప్రభుత్వ అండదండలతో ఓటర్లలోకి ప్రచారాన్ని తీసుకెళ్తున్నారు. గ్రూపుల పోరు, నేతల మధ్య లోపించిన సమన్వయం, అలకలు, బుజ్జగింపులతో కూటమి అభ్యర్థి ప్రచారం సాగుతోంది. ప్రభుత్వం నుంచి, ఆయాశాఖల ఉన్నతాధికారుల నుంచి ఓటర్ల ఫోన్ నెంబర్లు, ఇతర సమాచారం సేకరించినా ఓటర్లలోకి ప్రచారాన్ని పూర్తి స్థాయిలో తీసుకెళ్లలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలిసింది. పార్టీల కతీతంగా అన్ని తరగతులు, రంగాలకు చెందిన ఓటర్లంతా లక్ష్మణరావు గెలుపునకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. మరోవైపు డబ్బు, ప్రభుత్వం అండతో ఆలపాటి తన ప్రచారాన్ని అతి కష్టంగా నిర్వహిస్తున్నారు.





మైలవరం ఆస్పత్రిలో చిన్నారులను పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు

12 మంది చిన్నారులకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)



విషాదంతో నిండిపోయింది. సంఘటన జరిగిన అంగన్వాడీ కేంద్రాన్ని ఇన్చార్జి తహశీల్దారు యు.రాజ్ కుమార్, విఆర్ఒ దివ్యప్రసాద్, లక్ష్మయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ టి.శివ కుమారి సందర్శించి వివరాలు సేకరించారు.

సిడిపిఒ సత్యవతి వివరణ

తిరువూరు ఐసిడిఎస్ పరిధిలోని తిరువూరు, విసన్నపేట, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో 265 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని, గంపలగూడెం మండలంలోని 35 సెంటర్లలో మాత్రమే కోడిగుడ్లను పిల్లలకు పెట్టొద్దని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని సిడిపిఒ సత్యవతి వివరణ ఇచ్చారు. మిగిలిన అన్ని సెంటర్లలో పిల్లలకు కోడిగుడ్లు పెడుతున్నట్లు చెప్పారు. అయితే పెద్దతండాలో జరిగినటువంటి ఘటన మిగిలిన ఏ సెంటర్లలో జరగలేదన్నారు. అందువల్ల వైద్యుల రిపోర్టు వచ్చిన తర్వాతే అస్వస్థతకు కారణం తెలుస్తుందన్నారు. కోడిగుడ్లను కాంట్రాక్టర్ హైదరాబాద్ నుండి దిగుమతి చేస్తున్నట్టు తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణకు సమన్వయం అవసరం

కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని ప్రాంతానికి ముఖద్వారమైన విజయవాడను ట్రాఫిక్ పరంగా క్రమశిక్షణతో కూడిన నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషిచేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్లో జరిగిన రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకున్న చర్యలు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్-2022, ఐ-రాడ్ అమలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలపై చర్చించారు.

బాలికల అదృశ్యంపై విచారణ జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో ఐదుగురు బాలికలు అదృశ్యం అవ్వడం వెనుక పెద్ద ముఠా ఉన్నట్లుగా అనుమానం ఉందని, పోలీసులు లోతుగా విచారణ చేస్తే ముఠా గుట్టు బయటపడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో బాలికల మిస్సింగ్ ఎక్కువ అయిందని, వారిని మాయ మాటలతో నమ్మించి బొంబాయికు తరలిస్తున్నారనే వాదన ఉందన్నారు. బాలికలను సకాలంలో పట్టుకోవడంలో పోలీసులు చేసిన కషి ప్రశంసనీయం అన్నారు. అయితే వారిని అర్ధరాత్రి తీసుకువెళ్లిన వ్యక్తులు ఎవరు ? హైదరాబాద్ ట్రైన్ ఎక్కించిన వారు ఎవరు? దీనిపై లోతుగా అధ్యయనం చేసి వారిని పట్టుకుంటే ముఠా గుట్టురట్టు అవు తుందని అన్నారు. దీనిపై కూడా పోలీ సులు దృష్టి పెట్టాలని కోరారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, కె.అగ్రహారం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, కె.అగ్రహారం గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	2000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 4		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ ఆవుల శ్రీనివాసరావు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కె.అగ్రహారం

సం॥ జె.మల్లయ్య
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కె.అగ్రహారం

గ్రామపంచాయతీ కార్యాలయం, బలుసుపాడు

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, బలుసుపాడు గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-3	1-4-2025 నుండి 31-3-2026 వరకు	3000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 5		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ వై.సూర్యప్రకాశరావు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, బలుసుపాడు

సం॥ ఆర్.చంద్రశేఖర్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బలుసుపాడు

గ్రామపంచాయతీ కార్యాలయం, గౌరవరం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-6	1-4-2025 నుండి 31-3-2026 వరకు	6000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 8		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ ముత్తవరపు పావని
సర్పంచ్,
గ్రామపంచాయతీ, గౌరవరం

సం॥ కె.సంక్రాంత్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గౌరవరం

గ్రామపంచాయతీ కార్యాలయం, పోచంపల్లి

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-4	1-4-2025 నుండి 31-3-2026 వరకు	4000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 6		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ బూతుకూరి లక్ష్మీ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, పోచంపల్లి

సం॥ దాసరి అలివేలమ్మ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పోచంపల్లి

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-నందివాడ : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురుపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి 70 వేల రూపాయల జరిమానా విధించామని నందివాడ ఎస్ఐ శ్రీనివాసు అన్నారు. మండలంలోని జనార్ధనపురంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా వాహన రికార్డులు, హెల్మెట్ కలిగి ఉండా లన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విద్యార్థులంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మచిలీపట్నం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సావిత్రి సూచించారు. గురువారం మచిలీపట్నం లోని స్థానిక నోబుల్ కళాశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ జె ఎర్నెస్ట్ ఇంటర్మీడియెట్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు సైబర్ క్రైమ్,పోక్సో చట్టం, లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు మొదలగు వాటికి సంబంధించిన చట్టాలు, శిక్షాస్మృతులపై అవగాహన కల్పించారు.

టెండరు వాయిదా

కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామ పంచాయితీకి సంబంధించి 2025-26 వ సంవత్సరంకు పారిశుధ్య కార్మికుల నిర్వహణ, మంచినీటి సరఫరా నిర్వహణ, వీధి దీపాల రిపేరుకు, చెత్త ట్రాక్టర్ డ్రైవర్లు, జేసిబీ నిర్వహణకు అవసరమైన కార్మికుల టెండర్, అలాగే మంచినీటి సరఫరా సామాన్లు, పారిశుధ్య పనుల సామానుల సరఫరాకు ఈ నెల 22 వ తేదీన నిర్వహించవలసిన టెండర్ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయటమైనది. పైన పేర్కొన్న టెండర్ ఎప్పుడు పిలిచేది మరలా పత్రికా ప్రకటన ద్వారా తెలియ పరచగలము.

వి.బ్రహ్మం
పంచాయితీ కార్యదర్శి, కంచికచర్ల.

నోటీసు

మహారాజశ్రీ నూజివీడు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

క్రెడిటార్. ఐ.పి.నెం. 11/2021

బిట్వీన్:-

సాయిరి కృష్ణ ...**పిటీషనర్**

మరియు

1. సమంతపూడి సత్యన్నారాయణ సూరి
2. సమంతపూడి చైతన్య ...**రెస్పాండెంట్లు**

టూ

1: సమంతపూడి సత్యన్నారాయణ సూరి, తండ్రి: నంబులయ్య, రిటైర్డ్ ఉద్యోగి, డోర్ నెం. 5-32, కిరోసిన్ బంకు వద్ద, పాత తిరువూరు, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

2: సమంతపూడి చైతన్య, తండ్రి: సత్యన్నారాయణ సూరి, డోర్ నెం. 5-32, పాత తిరువూరు, తిరువూరు పట్టణం మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు క్రెడిటార్ ఐ.పి లో రెస్పాండెంట్లు అయిన మీరు, పైన పేర్కొనబడిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గాను వాయిదా **తేది. 08-04-2025 సం.రం. తేదీన** వున్నది. సదరు **తేది. ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని హజరు అయి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షము నందు తీర్మానించుదురు.

(శ్రీ కోర్టు వారి అనుమతులతో)

వాయిదా తేదీ : 08.04.2025

మన్నం రమేష్
పిటిషనర్ తరపు న్యాయవాది
నూజివీడు - 521201
సెల్ నెం. 94402 57636

నూజివీడు
ది.15-02-2025

చెత్త సంపద తయారీ కేంద్రాలు పరిశీలన



స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ గురువారం పరిశీలించారు. గ్రామంలోని కొంత మంది ఇండ్లకు వెళ్లి తడి, చెత్త పొడి చెత్త పంచాయతీ వారు సేకరిస్తున్నారా లేదా అని కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి వెళ్లి అక్కడ షెడ్డులను పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు , సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం,గుడ్లవల్లేరు ఎంపీడీవో టి. విజయ సారధి, తాసిల్దార్ బి లోక రాజు , కార్యదర్శి వి. ఎలీషా రావు, వీఆర్వో వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, రామచంద్రునిపేట

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, రామచంద్రునిపేట గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 3		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ మద్దుల రామకృష్ణ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, రామచంద్రునిపేట

సం॥ ఎస్.లింగయ్య
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, రామచంద్రునిపేట

గ్రామపంచాయతీ కార్యాలయం, తక్కెళ్ళపాడు

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, తక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-3	1-4-2025 నుండి 31-3-2026 వరకు	3000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 5		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ కె.శ్రీనివాసరావు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తక్కెళ్ళపాడు

సం॥ ఆర్.చంద్రశేఖర్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తక్కెళ్ళపాడు

గ్రామపంచాయతీ కార్యాలయం, బండిపాలెం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, బండిపాలెం గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 22-2-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.25-2-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ-4	1-4-2025 నుండి 31-3-2026 వరకు	4000/-
2.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
3.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-
	మొత్తం - 6		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ నెమలి ఎలిశమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, బండిపాలెం

సం॥ బి.జగ్గయ్య
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బండిపాలెం

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించండి

ప్రజాశక్తి-మైలవరం: కృష్ణా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ లక్ష్మణరావు పోరాటాల ప్రచురణ పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు లక్ష్యాలకు ఆశయాలకు కట్టుబడిన వ్యక్తి కేఎస్ లక్ష్మణరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, పెన్షనర్స్ యూనియన్ నాయకులు పి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరరావు కోరారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ వివిధ ప్రజా సంఘాల నాయకులు గురువారం తిరువూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పసుపులేటి సీనయ్య, ఐలు నాయకులు ఎం నాగేంద్రప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు ఆకుల రవి, చెరుకు మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని బలుసుపాడు, అన్నవరం, బుధవాడ, జయంతిపురం, ధర్మవరపాడు తండా, వేదాద్రి, పోచంపల్లి, చిల్లకల్లు గ్రామాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా రవికుమార్, షేక్ గౌస్ మియా, కాకనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం ఖాజీ మాన్యం ప్రాంతంలో సిఐటియు మహేష్ , విటీపీఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేముల నాగరాజు, ఇబ్రహీంపట్నం శక్తి నగర్‌లో ఎ విఠల్ రావు, స్థానికులు రాకేష్, నరేంద్ర ,సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. **ఎ.కొండూరు:** కేశ్యా తండాలో ప్రజా సంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించార. ఈ కార్యక్రమంలో చింటూ, శ్రీరాములు, ఆనందరావు, కేస్లీ మాస్టారు, జెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, పంబి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వన్‌టౌన్: వియవాడ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట్రావు (చౌదరి), సిహెచ్.దాసు, వెంకట్రావు, రామయ్య, ఏడుకొండలు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.


తిరువూరులో...


మైలవరంలో...


ఎ.కొండూరులో...



స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వేగా జ్యూయలరీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని వేగా జ్యూయలరీ బాంబే స్టాక్ ఎక్సేంజ్‌లో లిస్టింగ్ అయిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్ వనమా తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. జ్యూవెలరీ రంగంలో నమ్మకం, నాణ్యత, నవ్యత అవసరమని, గత 20 ఏళ్లుగా తమ సంస్థ ఎంతో మంది ఆదరాభిమానాలు పొందిందన్నారు. తమ వద్ద సుమారు 150 వేలకు పైగా డిజైన్స్, 450 మందికి పైగా ఉద్యోగులు, నాలుగు లక్షలకు పైగా ఖాతాదారులు ఉన్నారని అన్నారు. తమకు విజయవాడ, హైదరాబాద్, కాకినాడల్లో స్టోర్స్ ఉన్నాయని అన్నారు.

పౌల్ట్రీ రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట: బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన పౌల్ట్రీ రైతుల్ని ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు పులిబళ్ల ఏడుకొండలు, గద్దల రామకృష్ణ కోరారు. స్థానిక సుందరయ్య భవన్ గురువారం వారు విలేకరులతో మాట్లాడేతూ మొక్కజొన్న రైతులు పండించిన పంటను ఎక్కువ మొత్తంలో కోళ్ల ఫారాలకు ఎగుమతులు చేయడం జరుగుతుందని ఇప్పుడు బర్డ్ ఫ్లూ వలన పౌల్ట్రీలకు తీవ్ర నష్టం జరిగి మొక్కజొన్న కొనుగోలు సన్నగిల్లిందని తెలిపారు. మిర్చికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, కెవిపిఎస్ మేకల జ్ఞాన రత్నం, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సాగర్ కాల్వల్లో అడ్డుకట్టలు తొలగించాలి

ప్రజాశక్తి-వత్సవాయి: సాగర్ కాలువల్లో రైతులు వేసుకున్న అడ్డుకట్టలను వారే తొలగించుకోవాలని పెనుగంచిప్రోలు ఎన్ఎస్పి నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరావు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొందరు రైతులు కాలువలకు నీళ్ల తగ్గుతున్న సమయంలో వారి పొలాల వద్ద ఏర్పాటు చేసిన మోటర్ల సమీపంలో ఇసుక బస్తాలను రాళ్లను అడ్డుగా వేసుకున్నారని అన్నారు. మళ్లీ కాలవలో నీళ్ల వచ్చేవరకు వారు తొలగించుకోవడంతో ఎన్ఎస్పి కాలువలో నీటిపారుదల లేక కొందరు రైతులకు అసౌకర్యం కలుగుతుందన్నారు. మక్కపేట, గోపినేని పాలెం, గ్రామానికి చెందిన కొందరు రైతులు వారి పొలాల సమీపంలోని ఇంజన్ల వద్ద ఈ రకంగా చేయటంతో ఆయన ఎన్ఎస్పి సిబ్బందితో చెత్తను తొలగించారు.

కిడ్నీ బాధితులకు స్పెషలిస్ట్ వైద్య సేవలు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఇప్పటివరకు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడ, తిరువూరు, గుంటూరు లాంటి పట్టణాలకు వెళ్లి అక్కడ ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకున్న కిడ్నీ రోగులకు ప్రభుత్వం ఊరట కలిగించింది. ఇక నుండి ఎ.కొండూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కిడ్నీ స్పెషలిస్ట్ ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు మందులు కూడా పంపిణీ చేస్తారని పీహెచ్ సి డాక్టర్ దివ్య తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థినులకు పోటీలు

విజయవాడ:శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల తెలుగు విభాగం, తరుణీతరంగాలు సంయుక్త ఆధ్వర్యంలో 21వ తేదీ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా పలు అంశాల మీద పోటీలు నిర్వహించినట్లు తరుణీ తరంగాలు కార్యదర్శి డి.రమాదేవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. కల్పన, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. మాధవి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో మీకు నచ్చిన నవల, మీకు నచ్చిన కథ, ముచ్చటగా మూడు నిమిషాలు (తెలుగులోనే మాట్లాడాలి), మీకు నచ్చిన మహిళా మణి- ఇతివృత్త పరిచయం, స్త్రీలకు సంబంధించిన సినిమాపై సమీక్ష తదితర అంశాల్లో గురువారం పోటీలు నిర్వహించారు. ప్రారంభ సభలో రచయిత్రులు సత్యవతి, ఉష, మందిరపు హైమావతి తదితరులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

స్టెల్లా కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి

మంత్రి లోకేష్‌కు యాజమాన్యం వినతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం నాడు తూర్పు శాసన సభ్యులు గద్దె రామమోహన్ సారథ్యంలో స్టెల్లా కాలేజీ యాజమాన్యం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. గత ఆరు దశాబ్దాలుగా కష్ణా జిల్లాలో వేలాది మంది విద్యార్థినులకు ఉన్నత విద్యను బోధిస్తూ మంచి పేరు పొందిన స్టెల్లా కాలేజీ పిల్లలకు గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అప్పటివరకూ వస్తున్న స్కాలర్ షిప్పులను నిలిపివేయడం జరిగిందని, అదే విధంగా కాలేజీలో పనిచేసే టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక సహకారాన్ని (గ్రాంటును) కూడ నిలిపివేయడం జరిగిందని కాలేజీ యాజమాన్యం వారు వెల్లడించారు. కాలేజీపై తీవ్ర ఆర్థిక భారం పడడంతో ఇబ్బందులను ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వం నుండి



గతంలో వచ్చిన అర్థిక సహాయాన్ని కొనసాగించి అటు పేద విద్యార్థులను, కాలేజి సిబ్బందిని ఆదుకోవాలని మంత్రివర్యులకు విన్నవించినట్లు తెలిపారు. ఆర్థిక అంశాలతో కూడిన ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రివర్యులు హామీ ఇచ్చారని యాజమాన్యం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యుల గద్దె రామమోహన్, కాలేజీ ప్రిన్సిపాల్ సిస్టర్ జసింత క్వాడ్రాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకార వేతనానికి ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని పోచంపల్లి తిప్పిరెడ్డి ఓం శివారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు కర్నాటి కీర్తన, శీలం భవిత నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు అర్హత పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.హేమ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, చైర్మన్ పోతనబోయిన నరసింహారావు అభినందించారు.

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం చందాపురం గ్రామంలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచి చిరుమామిళ్ల చందన పేర్కొన్నారు. గురువారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి : తన్నీరు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మిర్చికి గిట్టుబాటు ధర క్వింటాకు 20 వేలు కల్పించాలని, మిర్చి తెగులు వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం (క్రాఫ్ ఇన్సూరెన్స్) ఎకరానికి యాభై వేల రూపాయలు చెల్లించాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి హయాంలో రైతుల కోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయన్నారు. ఈ ఏడాది రకరకాల కారణాలతో దిగుబడి తగ్గటం వల్ల రైతులు ప్రస్తుతం మిర్చి 10 నుండి 12 వేల లోపు ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహర్, పట్టణ విభాగ అధ్యక్షురాలు షేక్ మునిరా బేగం, ఎన్టీఆర్ జిల్లా ఉప అధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు బూడిద నరసింహారావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గూడపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


దీర్ఘకాలిక ఒప్పందాలు నష్టదాయకం

విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఆంజనేయులు


సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ కాలంలో కార్పొరేట్ దిగ్గజం ఆదానీ గ్రీన్ ఎనర్జీ నుండి ఏడు వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోళ్ల నిమిత్తం సెకీతో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను బహిర్గతం చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఎంవి ఆంజనేయులు డిమాండు చేశారు. స్థానిక బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలోని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెకీతో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు అవినీతితో కూడినవని, ప్రజలపై భారాలు మోపేవిగా ఉన్నాయని అందువలన ఈ ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. ఈ ఒప్పందాలను రద్దు చేసుకుంటే రు.2900 కోట్లు పెనాలిటీ చెల్లించాల్సి వస్తుందని ప్రచారం జరుగుతున్నదని, ఆదానీ కోసం ఈ ఒప్పందాలను రద్దు చేయకుండా, అమలు చేయటం కోసమే ఈ ప్రచారం చేస్తున్నారని అన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు అమలు జరిగితే రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలకు పైగా భారం పడుతుందని కూడా ప్రచారం జరుగుతుందన్నారు. ఈ రెండు ప్రచారాల ప్రకారం ఒప్పందాలు రద్దు చేసుకున్నా, రద్దు చేసుకోకపోయినా చివరకు నష్టపోయేది వినియోగదారులేనని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఒప్పందాలలో దాగి ఉన్న రహస్యాలను తప్పనిసరిగా వినియోగదారులు తెలుసుకోవాల్సి ఉందన్నారు. అసలు ఈ 25 ఏళ్ల దీర్ఘకాలిక ఒప్పందాలకు నిబంధనలు చేసింది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్న విషయాన్ని టిడిపి, వైసిపి మరుగున పడేస్తున్నాయన్నారు. 25 ఏళ్ల దీర్ఘకాలపు ఒప్పందాల ద్వారా టెక్నికల్ అభివృద్ధి ఫలితాలను వినియోగదారులకు అందకుండా చేస్తున్నారన్నారు. ఒకవైపు విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గినా, 25 ఏళ్ల పాటు వినియోగదారులు ఒప్పందంలో ఉన్న ధరలను చెల్లించాల్సిందేనని అన్నారు. దీర్ఘకాలిక ఒప్పందాలు వినియోగదారులకు నష్టదాయకమని అన్నారు. టెక్నికల్ అభివృద్ధి ఫలితాలు వినియోగదారులకు అందటం కోసం దీర్ఘకాలిక ఒప్పందాలను రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక డిమాండు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు ఎ చంద్రశేఖర్, వి సాంబిరెడ్డి, ఎ పున్నారావు, వి సుందరరామరాజు, యువి కృష్ణయ్య పాల్గొన్నారు.

లక్ష్మణరావు గెలుపు కోసం విస్తృత ప్రచారం



గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ మండలంలో పలు విద్య సంస్థల్లో గురువారం ప్రచారం చేశారు. స్థానిక ఎస్ఆర్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలోని అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అంగలూరు డైట్ కాలేజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి లక్ష్మణరావును గెలిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు టి. చంద్రపాల్, జన విజ్ఞాన కేంద్ర నాయకులు జెవివి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సీఐటీయూ నాయకులు ఆర్సిపి రెడ్డి, బివి శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మొవ్వ మండల పరిధిలోని కాజ శివారు మందపాలెం, బట్ల పెనుమర్రు గ్రామాలలో ప్రజాసంఘాల నేతలు గురువారం విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఏపీ కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, రమేష్, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కోన రాజశేఖర్, సిహెచ్ సుబ్రమణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు ఫోటో, పేరు, బ్యాలెట్ పేపర్లో 23వ నెంబర్‌గా ఉంటుందని, అక్కడ ఒకటి వేసి తొలి ప్రాధాన్యత ఓటును లక్ష్మణ్‌రావుకి వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజాసంఘాలు గురువారం మోపిదేవిల విస్తృత ప్రచారం చేపట్టాయి. మండల సిఐటియు కార్యదర్శి రైతు సంఘం ప్రతినిధి మండల సిపిఎం కమిటీ సభ్యులు మరిదు సురేష్ బాబు బెజవాడ నాగేశ్వరావు రామారావు కొమ్ము జయ పులివర్తి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** రిటైర్డ్ ఉద్యోగులంతా ఏకమై సమస్యలపై స్పందించి ప్రశ్నించే పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావుని పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఓటు వేసి గెలిపించు కోవాలని రిటైర్డ్ మాస్టార్ (యుటిఎఫ్) కే.మాణిక్యాలరావు పిలుపునిచ్చారు. గురువారం గన్నవరం శ్రీనగర్ కాలనీ ఏరియాలో పట్టభద్రులను, ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులు వారి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఇవన్నీ గమనించి ప్రశ్నించి పోరాడే లక్ష్మణరావును గెలిపించుకోవాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు మిరప నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దావాజీగూడెంలో ప్రచారం : కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాలు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు బ్యాలెట్ నమూ నాతో ఓటర్లను గురువారం కలిశారు. దావాజీగూడెంలోని పామర్తి నగర్ గౌడుపేట రమణమ్మ చెరువు తదితర చోట్ల ఈ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్రహ్మాచారి, ఎస్.కె మహబూబ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు కౌలు రైతు సంఘం నాయకులు నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కులమత రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తి పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు అని మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ అన్నారు. గురువారం పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ గుడివాడ కెటిఆర్ మహిళా కళాశాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలేజీలోని అధ్యాపకులతో సమావేశమయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు టి. చంద్రపాల్, జన విజ్ఞాన కేంద్ర నాయకులు జెవివి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి, నాయకులు బివి శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.



మోపిదేవి మండలంలో...



గన్నవరం మండలంలో...



మొవ్వ మండలంలో...



'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల స్కాలర్స్ ఇంటెగ్రల్ మ్యాథ్స్ ఒలింపియాడ్స్, హైదరబాద్ (ఎస్ఓఎస్) రెండు స్థాయిలలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథ్స్ అండ్ సైన్సు ఒలింపియాడ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడంపట్ల విద్యాలయ డైరక్టర్ విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. మ్యాథ్స్ విభాగంలో విద్యాలయ విద్యార్థులు వళ్ళూరిపల్లి చైతన్యకి స్టేట్ 2వ ర్యాంక్ పతకంతోపాటు క్యాష్ ప్రైజ్, మసిముక్కు రామ్‌కుమార్‌కి స్టేట్ 3వ ర్యాంక్ నగదు, గుళ్ళపల్లిఉమేష్ చంద్రకు 3వ ర్యాంక్ నగదు, సైన్సు విభాగంలో సభవత్తుల శ్రీనిధికి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ సాధించి పతకం సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజారులో ఆకస్మిక తనిఖీ



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీ పట్నంలోని రైతు బజా రును మార్కెటింగ్ ఏడి నిత్యానందం గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. రైతు బజార్ దుకాణాల్లో కాటాలు సక్రమంగా ఉన్నా యా లేవా అని పరిశీలించారు. రైతుబజార్లో నడవడానికి కూడా వీలు లేకుండా అస్తవ్యస్తంగా రోడ్డుపైనే పోసి దుకాణాలు నిర్వహిస్తున్న తీరు పట్ల రైతు బజార్ ఎస్టేట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతు బజారు మైన్ గేటు ప్రక్కన ఆక్రమణలు,చెత్తా చేదారాలతో అపరిశుభ్రం వుండడంతో అసహనం వ్యక్తం చేశారు.



బొమ్ములూరులో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి రైతు విధిగా వారి వివరాలను రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ రమాదేవి తెలిపారు. గరువారం గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రమాదేవి మాట్లాడుతూ రైతులకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంలో ఇప్పటివరకు 2000 వేల మంది నమోదు చేసుకున్నారన్నారు. ఈ నెల ఆఖరిలోపు మిగిలిన రైతులు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనంతలక్ష్మీ, ఎంపిఇఓ రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారంపట్ల హర్షం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా వ్యవస్థ నుంచి మంచి నీళ్ల సరఫరా అయ్యే పైప్లైన్ లీకేజీతో మొన్నటి వరకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యను పెదకళ్ళేపల్లిలో శివరాత్రి ఉత్సవాల సమీక్షకు వచ్చిన బందరు రెవెన్యూ డివిజన్ అధికారి స్వాతికి ప్రజలు ఫిర్యాదు చేశారు. ఆమె వెంటనే మోపిదేవి గ్రామపంచాయతీ కార్యదర్శిని పిలిపించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. గురువారం లీకేజీ అయిన ప్రాంతంలో తవ్వి పైప్‌కి జాయింట్ ఫిట్ చేసి సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడం పట్ల మోపిదేవి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : నూతన విద్యా విధానం 2020 లో భాగంగా ఎపి సాల్ట్ ప్లాన్ జ్ఞాన జ్యోతి ద్వారా 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు తీసుకున్న ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిడిపిఓ లు , సూపర్ వైజర్‌లు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ద్వారా తర్ఫీదు ఇవ్వాలని ఎంఇఓ జె సాంబశివరావు అన్నారు. మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు గత 3 రోజులు గా ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి పద్మా దేవి అధ్యక్షతన నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారం ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా పిల్లల అభివద్ధి మెరుగు పరచడానికి, వారికి మంచి భవిష్యత్తు ను అందించటమే జ్ఞాన జ్యోతి ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎల్ దుర్గాదేవి, హెచ్ ఎం సిహెచ్ అనిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ఐసిలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఆందోళన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎల్ఐసిలో ఖాళీ గా వున్న క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, యూనియన్ కు గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపుమేరకు గురువారం ఎల్ఐసి ఉద్యోగులు ఒక గంట వాక్ అవుట్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజినల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్ర మంలో ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ పాలసీదారులకు మరింత మెరుగైన సేవలు అందించటానికి నూతన నియామక ప్రక్రియ అవసరం ఉందని వివరించారు. ప్రభుత్వరంగ సంస్థ లో యూనియన్ గుర్తింపు ప్రక్రియ ను చేపట్టక పోవడం కార్మిక చట్టాలను అమలు చేయక పోవడమే అని విమర్శించారు. ఈ సమ్మెలో 342 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. యూనియన్ నాయకులు జె. సుధాకర్, డి. వాసు, ఎల్. రాజశేఖర్, ఏ. శ్రీనివాసరావు, బి. శ్రీని వాస్, వై. స్వామినాధ్, యు.రామాంజనేయులు రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు బి హెచ్ వి ఎల్. రాధా కృష్ణ మూర్తి, సి హెచ్ బ్రహ్మయ్య, పి. నాగయ్య పాల్గొన్నారు.



రాఘవులుకు ఘన నివాళి

ప్రజాశక్తి-కోడూరు : ఏపీఆర్‌సిఎస్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు గుంటూరు రాఘవులు సంస్మరణ సభ కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముందడుగు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సభకు ఏపీఆర్ సి ఎస్ జిల్లా నాయకులు నాగేంద్రరావు, మాస్టర్ అధ్యక్షత వహించగా ఏపీఆర్‌సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, అధ్యక్షులు బోయ సుంకన్న, రాష్ట్ర నాయకులు నడకుదుట్టి నరసింహారావు , కొండా దుర్గారావు,అరుణోదయ సాంస్కతిక సమాఖ్య తెలంగాణ అధ్యక్షులు మల్సూర్ , ఉపాధ్యక్షులు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ తదితరులు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు.

ఉద్యోగాలకు 34 మంది ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బహుళజాతి ఔషధ, బయోటెక్నాలజీ సంస్థ అయిన లార్స్ లాబ్స్, విశాఖపట్నం వారు గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించగా 16 మంది ఎలక్ట్రికల్, 18 మంది మెకానికల్ విద్యార్థులు వార్షిక ఆదాయం రూ.2.30 లక్షల వేతనంతో ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎన్ రాజశేఖర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సంస్థలో ఉద్యోగాలు సాధించిన వారికీ ప్రతి సవంత్సరం రేటెన్షన్ బోనస్ రూపంలో రూ.25 వేలు చెల్లిస్తుందని, వారికీ భోజన సదుపాయాలతో పాటు, రవాణా ఖర్చులు కూడా లార్స్ సంస్థే భరిస్తుందన్నారు. అంతేకాకుండా ప్రతి ఏటా రూ. 40 వేల రూపాయల వరకు ఇంక్రిమెంట్ ఉంటుందని తెలియ జేసారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్‌ని యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సత్యనారాయణరావు అభినందనలు తెలిపారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు



శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని పాత శివాలయం శివరాత్రి కళ్యాణ మహోత్సవాలు 2025 ఆహ్వాన పత్రిక పోస్టర్‌ను కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నటరాజన్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుండి మార్చి 3 వరకు మహాశివరాత్రి అభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రాచకొండ నాగరాజు శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రథోత్సవం రోజున ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, ఉచిత ప్రసాదములు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సాయి కృష్ణశర్మ, నాదెండ్ల లక్ష్మీ రాఘవేంద్ర శర్మ, పండిట్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు : ఏసిపి

ప్రజాశక్తి-కంచికచర్ల: ఈవ్‌టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడితే చర్యలు తప్పవని నందిగామ ఏసిపి తిలక్ హెచ్చరించారు.



గొట్టుముక్కల రోడ్డులోని ఒక ప్రైవేట్ ఉమెన్స్ హాస్టల్ లో ర్యాగింగ్, సైబర్ నేరాలపై గురువారం సాయంత్రం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి తిలక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ఆకతాయిల, సైబర్ నేరగాళ్ల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థుల వసతి గదులను సందర్శించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సీఐ డి.చవాన్, కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు, హాస్టల్ నిర్వాహకులు వాసు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఇపై అవగాహన

ప్రజాశక్తి-భవానీపురం: 42వ డివిజన్‌లో ఎమ్ఎస్ఎమ్ఈ లోన్స్‌పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకి సంబంధించి బ్యాంకుల నుంచి ప్రజలు లోన్స్ అందుకోవాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వుండేదని...అలాంటి ఇబ్బందులు పడకుండా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద ఎమ్ఎస్ఎమ్ఈ ద్వారా లోన్స్ పొందేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముదిరాజ్ శివాజీ, ఎమ్.ఎస్.ఎమ్.ఈ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సంకే విశ్వనాథం, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ రామయ్య పాల్గొన్నారు.

నిందితులకు జీవితకాలం జైలు

ప్రజాశక్తి-విజయవాడ: బాలికను కిడ్నాప్ చేసి మానభంగం చేసిన కేసులో న్యాయస్థానం నిందితులకు మరణించే వరకు కఠినకారాగార శిక్ష, జరిమానా విధించింది. పోక్సో యాక్ట్ కేసులో నిందితులైన సిరిగిరి చంద్రశేఖర్, అనురాజ్ ప్రకాష్ లపై నేరం ఋజువైనందున గురువారం విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జ్ వి.భవాని నిందితులకు జీవిత కాల కఠిన కారాగార శిక్ష, చంద్ర శేఖర్‌కు రూ.32 వేలు, ప్రకాష్‌కు రూ.20 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం...పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ఫిర్యాది (మైనర్ బాలిక) తల్లిదండ్రులు చనిపోవడంతో తన తాత ఇంట్లో ఉంటూ స్థానిక పటమటలో చదువుతున్న సమయములో నిందితులు బాలికను బలవంతంగా మానభంగం చేసి ఎవరికైనా చెపితే చంపుతామని బెదిరించారు. ఈ కేసులో 31 మంది సాక్షులను విచారించారు.

చందాపురంలో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం చందాపురం గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ప్రధాన రహదారుల వెంబడి పెంటకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రజలు దుర్గంధం వాసన భరించలేక ముక్కులు మూసుకుంటున్నారు. చెత్త చెదారం ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. సచివాలయం కార్యాలయం లోనే పిచ్చి కంప పెరిగి పోయింది. సచివాలయం బోరు పంపు చుట్టూ కంప పెరిగి నిరూపయోగంగా మారింది. సచివాలయం కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటించటం లేదు. గ్రామంలో డ్రెయినేజీలు అధ్వానంగా వున్నాయి. పూడిక తీయక మురుగు కంపు కొడుతుంది. నెల రోజుల పాటు డ్రైనేజీలలో పూడిక తీయించచటంలో పారిశుధ్య సిబ్బంది ముందుకు రావడం లేదని తెలిసింది. పంచాయతీ కార్యదర్శి అందుబాటులో వుండటం లేదు. చందాపురం గ్రామానికి పంచాయతీ కార్యదర్శి ఎవ్వరూ ఎక్కడ వుంటున్నారు.. ఎప్పుడూ వస్తున్నారో అర్థం కాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ చార్జ్ లే పంచాయతీ కార్యదర్శి గా అప్పుడప్పుడు వచ్చి వెళుచున్నారు. గ్రామంలో రెండు వేల కు జనాభా వున్నారు. వీధి లైట్లు అంతంతమాత్రంగానే వెలుగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపాలు దర్శమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వేసిన సిసి రోడ్డు పగల్లు వస్తున్నాయి. గ్రామ మంచి బోర్లు పని చేయటం లేదు. రక్షిత మంచి నీరు ఎప్పుడో ఒకసారి వస్తుండటంతో ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు.

సర్పంచ్ ఎక్కడ?

చందాపురం గ్రామ పంచాయతీ సర్పంచి గెలిచిన తర్వాత అరుదుగా కనిపించారు. సర్పంచి భర్త ఉద్యోగం హైదరాబాద్‌లో వుండటంతో సర్పంచి కూడా అక్కడే వుంటున్నట్టు సమాచారం. పండుగ సమయంలో అప్పుడప్పుడు వచ్చి వెల్లుతున్నట్టు సమాచారము. గ్రామంలో అభివద్ధి మూడు అడుగులు వెనక్కి వెళ్లి నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి


అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారులు

చందాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని, అభివద్ధి పనులలో అవినీతి జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నందిగామ మండల పరిషత్ అధ్యక్షుడు ఆకుల హనుమంతరావు స్పందించి ఈఓపిఆర్ డి జ్యోతి పిలిపించి తక్షణమే చందాపురం గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరచాలని కోరారు. ఈ విషయమై నందిగామ మండల పంచాయతీ విస్తణాధికారి జ్యోతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సెలవు పెట్టారని, అడవిరావులపాడు పంచాయతీ కార్యదర్శి ఇన్ చార్జ్ గా వ్యవహరిస్తున్నారని, పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పురుషుల హ్యాండ్‌బాల్ విజేత కెబిఎన్



ప్రజాశక్తి-వన్‌టౌన్: డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (మైలవరం)లో ఈ నెల 18, 19 తేదీలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలలో తమ కళాశాల జట్టు ఛాంపియన్షిప్ సాధించిందని కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. గురువారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పి తేజ, టి శివ నాగ కార్తీక్, జె సుభాష్, వి అరవింద్ బాబు, కే సంగీత్ కుమార్, పి సాయి తేజ, కె చందులతో కూడిన తమ కళాశాల జట్టు త్వరలో సేలం (తమిళనాడు)లోని పెరియార్ విశ్వవిద్యాలయంలో జరుగబోయే దక్షిణ భారతస్థాయి విశ్వవిద్యాలయాల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా కష్ణా విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించి, బహుమతులు అందజేశారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ హేమచంద్రరావును అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వర రావు, డాక్టర్ కె.రామకష్ణ, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్ కూడా సభలో పాల్గొన్నారు.

సిసి కెమెరాలు చోరీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ శివారు ప్రాంతం విష్ణు ప్రియనగర్‌లో బుధవారం రాత్రి చింతపల్లి వెంకట నాగ చంద్ర మౌళేశ్వరం వరప్రసాద్ కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి కుంభమేళాకు వెళ్లారు. ఇంటికి తాళం వేసిన విషయాన్ని గమనించిన దొంగలు సీసీ కెమెరాల వైర్ కట్ చేసి, సమీప సీసీ కెమెరాలో కనిపించకుండా సీసీ కెమెరాల దిక్కును మార్చాడు. ఇంటి లోపల కూడా వైపై సీసీ కెమెరా, ఎన్వీఆర్ సిస్టమ్‌ను పట్టుకుపోయారు. ఇంటి యజమాని సెల్‌ఫోన్‌కు అర్ధరాత్రి సమయంలో సీసీ కెమెరాల సమాచారం రాకపోవడంతో సమీప ఇంటి పక్కన వారికి సమాచారం ఇచ్చారు. చోరీ జరిగిన తీరును నేర పరిశోధన విభాగ డీసీపీ కేంకటేశ్వర్లు, నందిగామ ఎసిపి తిలక్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ1 రాజు, ఎస్ ఐ వెంకటేశ్వరరావు, పోలీస్ టీమ్ సభ్యులు జాలయ్య, లక్ష్మి నారాయణ, భాను పరిశీలించారు.

పైపులైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సీతారాంపురం నాలుగో వార్డ్ చింత పాపారావు ఇంటి వద్ద గత కొన్ని రోజులుగా మంచినీటి పైపులైన్లు డ్రైనేజీ కాలువలో ఉండడం వల్ల నీరు కలుషితమవుతుంది.విషయం తెలుసుకొన్న మున్సిపల్ ఐదో వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ మున్సిపల్ ఏఈకి ఫిర్యాదు చేశారు. గురువారం మున్సిపల్ సిబ్బంది పైపులైన్లకు మరమ్మతు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు చోడవరపు జగదీష్, పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి గొట్టిపాల్ల సురేష్ పాల్గొన్నారు.

స్థలం కబ్జా కాకుండా చూడాలి

సాయి అన్న గార్డెన్స్ యజమాని అజయ్

ప్రజాశక్తి-భవానీపురం: తమ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, తమను బెదిరిస్తున్నారని, అతని బారి నుంచి తమను కాపాడాలని విజయవాడ భవానీపురంలోని సాయి అన్న గార్డెన్స్ కళ్యాణ మండపం అధినేత గుండు అజయ్ కుమార్ కోరారు. గురువారం ఆయన సాయి అన్న గార్డెన్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ తాము 40 ఏళ్ల కిందట స్థలం కొనుగోలు చేసి, 25 ఏళ్ల కిందట కళ్యాణ మండపం నిర్మించామని తెలిపారు. దక్షిణం వైపు 20 అడుగుల ఖాళీ స్థలం వదిలామని చెప్పారు. అయితే ఆ స్థలాన్ని భవానిపురంనకు చెందిన బబ్బూరి భూపాల్ కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాదిన్నర కిందట తమ స్థలంలో గోడ కట్టేందుకు ప్రయత్నం చేయగా అడ్డుకున్నామని వివరించారు. అయితే బబ్బూరి భూపాల్



అంతటితో ఆగకుండా కొందరు కిరాయి రౌడీలను తీసుకువచ్చి స్థలంలో నిర్మాణానికి ప్రయత్నం చేయడంతో గత ఏడాది హైకోర్టులో కేసు వేశామని చెప్పారు. ఆ తర్వాత అతనే శాటిలైట్ సర్వే చేయించగా, స్థలం తమదేనని తేలిందన్నారు. వారం నుంచి రేకుల షెడ్డు నిర్మాణం కోసం గోడలు కట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, భవానీపురం పోలీస్ స్టేషనులో మూడు రోజుల కిందట ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసిలో ఖాళీలు భర్తీ చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: ఎల్‌ఐసిలో నూతన నియామకాలు చేసి ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని, యూనియన్‌కు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఎల్ఐసి ఉద్యోగులు నినదించారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) దేశ వ్యాప్త పిలుపు మేరకు గురువారం భోజన విరామానికి ముందు ఒక గంట పాటు వాకౌట్ సమ్మె చేశారు. స్థానిక భవానీపురం ఎల్ఐసి కార్యాలయం వద్ద సమ్మె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎల్‌ఐసిలో ఉద్యోగ నియామకాలు సక్రమంగా జరగక ఖాళీలు ఉన్నాయని చెప్పారు. పాలసీల సంఖ్య, వాటికి అందించే సేవలు కొన్ని రెట్లు పెరిగాయని, అదే కాలంలో ఉద్యోగుల సంఖ్య దాదాపు సగం అయిందని తెలిపారు. దీని ప్రభావంతో ఉద్యోగులపై వత్తిడి పెరగడం, పట్టాదారులకు అందించే సేవలపై ప్రభావం పడడం జరుగుతుందన్నారు. సాంకేతికంగా ఎదిగినా మానవ వనరుల అవసరం చాలా ఉందని చెప్పారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో కొందరికైనా ఉపాధి దొరుకుతుందని, తమ సంస్థకు మేలు జరుగుతుందన్నారు. తమ యూనియన్ సభ్యులు 80 శాతం పైగా ఉన్నా యూనియన్‌కు గుర్తింపు ఇవ్వలేదన్నారు. వెంటనే తమ యూనియన్ గుర్తింపుకు చర్యలు చేపట్టాలన్నారు. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి నూరు శాతం అనుమతించడం దేశానికి పట్టాదారులకి నష్టమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ నాయకులు ఎన్ఎంకె ప్రసాద్, సిహెచ్ రాజశేఖర్, గుర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవాడ గవర్నరుపేటలో సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూని మచిలీపట్నం డివిజనల్ జాయింట్ సెక్రటరీ చిలకలపూడి కళాధర్ మాట్లాడుతూ 2020లో



గవర్నరుపేటలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నోటిఫై చేసిన 8 వేల క్లాస్-3 పోస్టుల్లో 2700లకు పైగా ఖాళీలు ఇప్పటికీ భర్తీ కాలేదన్నారు. పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు తక్షణమే క్లాస్-3, 4 కేడర్లలో వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. ఆలిండియా కిసాన్ సభ నాయకులు వై.కేశవరావు, బ్యాంకింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఆర్.అజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మచిలీపట్నం అధ్యక్షుడు పి.కృష్ణ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, ఈ.వి.తులసీరావు, ఎన్.శ్రీనివాస్ సిహెచ్.రాజశేఖర్, కె.కృష్ణప్రసాద్, సాయిప్రసాద్, గుర్రం శ్రీనివాస్, గోవర్ధన్ పాల్గొన్నారు.

రిసెప్షన్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి : కలెక్టర్



ఉయ్యూరులో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)/ఉయ్యూరు : డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులతో సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కృష్ణా- గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో భాగంగా ఈనెల 27న నిర్వహించే పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సామగ్రి పంపిణీకి మచిలీపట్నం నోబుల్ కాలేజ్, ఉయ్యూరు, రెవిన్యూ డివిజన్ల కార్యాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్. గంగాధర్‌రావుతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పక్రియలో కీలక ఘట్టం డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల నుండే ప్రారంభం అవుతుందన్నారు. ఇక్కడ నుండే పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను పంపిణీ చేస్తారన్నారు. ఒక్కొక్క డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లో నాలుగు కౌంటర్స్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు తరలించేందుకు వీలుగా 11 సెక్టార్లుగా విభజించామన్నారు. మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో 29 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, నోబుల్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నిక సామాగ్రి తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డిఓ కె.స్వాతి, ఉయ్యూరు ఆర్డిఓ బి.ఎస్ హేలా షరన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న డిఆర్ఒ చంద్రశేఖరరావు

'సూర్యఘర్' పై అవగాహన కల్పించాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కలిగి ఉండి సోలార్ ప్యానెల్ కనెక్షన్‌ల కొరకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అన్నారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం పై గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో పశుసంవర్ధక, సహకార, దేవాదాయ, తదితర శాఖల ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ చెల్లింపుల బారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ ఋక్ బిజిలి యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లబ్దిదారులు ఇంటి పై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్‌ను ఉచితంగా గహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చెల్లించవలసిన అవసరం ఉండదన్నారు. 360 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన మూడు కిలోవాట్ల సోలార్ టాప్ కు రూ 78,400, 240 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు, 120 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఒక కిలోవాట్ కు 30 వేల రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి సాయిబాబు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. వి. ఆంజనేయ ప్రసాద్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పెంకులు పోయే... రేకులు వచ్చే..



రేకులు ఏర్పాటు చేసిన దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : బ్రిటిష్ కాలంలో కట్టిన గన్నవరం రెవెన్యూ కార్యాలయం పైకప్పు నూతన నిర్మాణ పనులు చేపట్టారు. పెంకులు తొలగించి రేకులు వేస్తున్నారు. వందేళ్ల క్రితం ఈ కార్యాలయాన్ని నిర్మించారు. పైన ఉన్న పెంకులు విరిగిపోయి బెజ్జాలు పడి కారిపోతుంది. చినుకు పడితే రెవిన్యూ కార్యాలయం చెరువులా మారిపోతుంది. లోపల ఉన్న ఫైల్స్ అన్ని తడిచిపోతున్నాయి. ఫ్యాన్లు కాలిపోయిన పరిస్థితి ఉంది. దీంతో కార్యాలయ సిబ్బంది బాధలు పడుతున్నారు. బాగు చేయించాలని గత కొన్ని ఏళ్లగా అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎంతోమంది అధికారులు వచ్చారు? వెళ్లారు. అయితే కార్యాలయం పైకప్పు బాగు చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన తహసిల్దార్ శివయ్య ఆధ్వర్యంలో పెంకులు తొలగించి రేకులు ఏర్పాటు చేయిస్తున్నారు. పిఎంజి రేకులు కప్పుతున్నారు. కొంతవరకు సమస్య పరిష్కారం అవుతుంది. అయితే దీనికి బడ్జెట్ ఎవరిచ్చానేది వెయ్యి డీలర్ల ప్రశ్నగా ఉంది. ప్రభుత్వం ఏమైనా బడ్జెట్ ఇచ్చిందా అని రెవెన్యూ కార్యాలయంలో ఎవరిని అడిగినా సమాధానం చెప్పడం లేదు.

భారీ అన్న సమారాధన



ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్లలో భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్న సమారధన చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పెద్ద యెత్తున భక్తులు పాల్గొన్నారు. తిరునాళ్లలో 13వ రోజు భక్తులు తరలిరాగా వారికి అన్న ప్రసాదం అందచేశారు.

తిరునాళ్లకు భారీగా తరలివచ్చిన భక్తులు : వీరమ్మ తిరునాళ్లకు భక్తులు పెద్దయెత్తున తరలివస్తున్నారు. శనివారంతో తిరునాళ్ల ముగియనున్న నేపథ్యంలో గురువారం వేకువ జామునుంచి భక్తులు తండోప తండాలు గా వచ్చి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పువాయిద్యాలు, మేళతాళా లతో పలు ప్రాంతాలనుంచి భక్తులు వేడుకగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేవరకు ఆల యంవద్ద భక్తుల తాకిడి కన్పించింది. వీరమ్మ తిరునాళ్లలో గురువారం అమ్మవారిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేం ద్రప్రసాద్ దర్శించి పూజలు చేశారు.

సమస్యలు పరిష్కరించేందుకే పర్యటనలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికి కృషి చేసేందుకే వార్డు పర్యటనలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే రాము పట్టణంలోని 17వ వార్డులో గురువారం పర్యటించారు. ఎమ్మెల్యే రాము దష్టికి స్థానికులు తమ సమస్యలు తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని గ్రామాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వై.రజని తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 3497 మంది రైతులు ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్నట్లు తెలిపారు. పీఎం కిసాన్ చెల్లింపులు, పెట్టుబడి సాయం, పంటల బీమా, రాయితీపై సూక్ష్మ పోషకాలు, అన్నదాత సుఖీభవ, రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సూక్ష్మ సేద్యంపై రాయితీ తదితర పథకాలు రైతులకు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని పేర్కొన్నారు. భూమి గల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవ సాయ సేవలు సులభతరం, పారదర్శకం, అం దుబాటులోకి తీసుకురావటం లక్ష్యమన్నారు. ఆధార్ కార్డు, ఆధార్ అనుసంధానింపబడిన మొబైల్, పట్టాదారుని పాస్బుక్ తీసుకుని రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని ఏఓ సూచించారు.



విద్యార్థులతో పూర్వ విద్యార్థి రవిచందర్

పాఠశాలకు పూర్వ విద్యార్థి సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక. ఆర్యవైశ్య బజార్‌లోని ఎస్‌వివి ఆర్‌ఆర్‌ఎస్ ఎంపీపీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి తోట రవి చందర్ తూర్పుగోదావరి జిల్లాలో కెనరా బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. తను చదువుకున్న పాఠశాలకు ఏదో సహాయం చేయాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయుల నుండి అవసరతను అవసరతను తెలుసుకొని బాలికలకు రెండు మరుగుదొడ్లు, పాఠశాల వరండా నిర్మాణానికి చల్లపల్లి కెనరా బ్యాంక్ సౌజన్యంతో 1,50,000 రూపాయలు చేయించి నిర్మాణం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సూర్యదేవర పద్మజ, ఉపాధ్యాయుని మీర్ షాహినా కషి మేరకు పాఠశాలకు ఆర్థిక సాయం అందించినట్లు కెనరా బ్యాంక్ సిబ్బంది తెలిపారు.

చెత్త సంపద కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి : ఎంపిడిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ స్వర్ణలత

ప్రజాశక్తి-గన్నవరం : చెత్త నుండి సంపదను సృష్టించే వర్మీ కంపోస్ట్ కేంద్రాల నిర్మాణలపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో స్వర్ణలత అన్నారు. గురువారం గన్నవరం మండల పరిధిలోని సూరంపల్లి గ్రామ పంచాయతీలో గల చెత్త నుండి సంపద తయారీకి సంబంధించి గన్నవరం నియోజకవర్గ పరిధిలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు, శానిటేషన్ సిబ్బందికి శిక్షణ జరిగింది. ముఖ్యఅతిథిగా డివిజనల్ పంచాయతీ అధికారి జి సంపత్‌కుమారి, గన్నవరం మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ టి. విజయ సారధి, మండల పరిషత్ అభివద్ధి అధికారి టి స్వర్ణలత, గన్నవరం మండల పరిషత్ విస్తరణ అధికారి టి భారతి, బాపులపాడు మండలం అధికారులు లక్ష్మయ్య , ఉంగుటూరు మండల ఇన్చార్జి విస్తరణాధికారి ప్రకాష్ , డి పి ఆర్ సి సిబ్బంది, తదితరులు హాజరయ్యారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని పమిడిముక్కల మండల అభివృద్ధి అధికారి డి. వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని అగ్నిపర్రులో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుండి సంపద కేంద్రాల్లో తడి,పొడి చెత్త వేరుచేసి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల దీక్షకు పలువురు మద్దతు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్ర కార్యాలయం సర్క్యులర్కు విరుద్ధంగా జరిపిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దు చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జి ల్లా అధ్యక్ష, కోశాధికారులు నాగిరెడ్డి, గణేశ్ అన్నారు. ఉయ్యూరు ఆర్టీసీ డిపోలో నిబం ధనలకు వ్యతిరేకంగా జరిపిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ జరపాలని కోరుతూ అసోసియేషన్ డిపో అధ్యక్షుడు పెరవలి మురళీకష్ణ ఆధ్వర్యంలో పీటీడీ ఉ ద్యోగులు చేపట్టిన రిలే దీక్షను గురువారం 7వ రోజు నాగిరెడ్డి, గణేశ్ ప్రారంభించారు. కేంద్రకార్యాల యం సర్క్యులర్కు వ్యతిరేకంగా జరిపిన చార్ట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు నిర సనగా ఉద్యోగు లు రెండు వారాలుగా వివిధ రూపాల్లో ఉద్యమం చేస్తున్నా పట్టించుకోకుండా డిపో మేనేజర్ సిక్లోవ్లో వెళ్ళడం బాధాకరమన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షు డు డీవీ రావు దీ క్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు పలికారు. ఎ సాంబశివరావు, బీవీ రావు దీక్షలో పాల్గొనగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాసరావు, డి పో సెక్రటరీ పీఎం కృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీ అరుణోదయ, కమిటీ సభ్యులు రంగమ్మ, ఎల్ఎస్ రావు, కిషోర్, గోవింద్, అసోసియేషన్ సభ్యులు పార్వతి, శివగంగ, శాంతి, జ యలక్ష్మి, మచిలీపట్నం డిపో సభ్యుడు సంజీవరావు సంఘీభావం తెలిపారు.



జగన్‌కు సెక్యూరిటీ కల్పించలేదని వాదించడం విడ్డూరం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మిర్చి యార్డు వద్దకు వెళ్లడమే అక్రమమని అధికారులు చెబుతుంటే అక్కడ తనకు సెక్యూరిటీ కల్పించలేదని జగన్ వాదించడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. మచిలీపట్నంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మరీ మిర్చి యార్డు వద్దకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు దళితుడిని కిడ్నాప్ చేసిన కేసులో అరెస్టైన వ్యక్తిని జైలుకు వెళ్లి మరీ పరామర్శించడానికి సిగ్గుపడాలన్నారు. అలాంటి రౌడీలను అమాయకులంటూ జగన్ కితాబిస్తున్నరన్నారు. వంశీ ఎలాంటి వాడో గన్నవరం నియోజకవర్గంలో ఎవర్ని అడిగినా చెబుతారన్నారు. కేసు విచారిస్తున్న అధికారుల్ని బెదిరించడం జగన్ ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం అన్నారు.

ఎంఎస్‌ఎంఇ సర్వే పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్ల (ఎంఎస్‌ఎంఈ) ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని సమాచారాన్ని విశ్లేషించి, అవసరమైన చేయూతనందించేందుకు సర్వే చేయడం జరుగుతోందని, యూనిట్ల యజమానులు ప్రభుత్వ సిబ్బందికి నిస్సంకోచంగా సమాచారం ఇవ్వొచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం నందిగామలోని ఎంఎస్‌ఎంఈ సర్వే పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఎంఎస్‌ఎంఈ (ఉద్యమ్) సర్వే యాప్‌లో సమాచారాన్ని పొందుపరిచే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంఎస్‌ఎంఈ సర్వేను విస్తత స్థాయిలో చేపట్టడం జరుగుతోందని, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో ఈ సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. పారిశ్రామిక యూనిట్‌కు ఏదైనా రుణ సహాయం అవసరమా? నైపుణ్యాభివద్ధితో పాటు మార్కెటింగ్ అవసరాలు ఏమైనా ఉన్నాయా? ఇలా ఆయా యూనిట్లకు అవసరమైన చేయూతనందించేందుకు సర్వేను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎంఎస్‌ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఎవరికైనా ఏవైనా సందేహాలుంటే తమ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాన్ని సంప్రదించి, నివత్తి చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎంఎస్‌ఎంఈ యూనిట్ల 100 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికి క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, నందిగామ తహశీల్దారు సురేష్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలి

నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో పెండింగ్ ఫైల్స్ మొత్తం పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం నందిగామ డివిజన్‌లోని నందిగామ, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, చందర్లపాడు, వీరులపాడు మరియు కంచికచర్ల మండలాలలో గల పలు రకాల చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై సమీక్ష చేశారు. మ్యుటేషన్‌లు, ఎఫ్ లైన్స్, కొన్ని సబ్ డివిజన్‌లు వెబ్ ల్యాండ్ లో నమోదు కానందున ఆయ రికార్డులను తనిఖి చేసి వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయుట మొత్తం 86 మంది రైతుల క్లిష్టమైన భూ సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుభమ్ నోఖ్వాల్, జిల్లా రెవెన్యూ అధికారి యం.లక్ష్మినరసింహం, రెవెన్యూ డివిజనల్ అధికారి కుమారి కె.బాలకృష్ణ, జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి త్రివిక్రమారావు పాల్గొన్నారు.


నందిగామలో షాపులు తనిఖీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

మంచినీటి కాలుష్యాన్ని నివారించండి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ పీతల కనకయ్య వీధిలో మంచినీరు కలుషితమవుతుందని స్థానికులు కార్పొరేటర్ బి.సత్యబాబు దృష్టికి తీసుకొచ్చారు. గురువారం డివిజన్లో సత్యబాబు పర్యటించారు. సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులకు సత్యబాబు తెలియజేశారు. కమిషనర్ వాటర్ సప్లై యూజీడి విభాగానికి సంబంధించి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించే విధంగా తగినంత సిబ్బందిని నియమించి ఎడ్వర్డ్ వర్క్‌లో మంచినీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, మంచినీరు కలుషితం అవుతున్న ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రమైన మంచినీరు ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పి.రాజు, ఎ.శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు శ్రీకారం

ప్రజాశక్తి-తిరువూరు: ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు శ్రీకారం చుట్టనున్నట్లు తిరువూరు కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ గార్గేయ తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వ హించాలని జారీ చేసిన ప్రభుత్వ ఉత్వరుల ప్రకారం ఆసుపత్రి పరిసర ప్రాంతాలను రోగుల గదులను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వివాస్ పై అవగాహన కల్పించనున్నట్లు ఆమె వివరించారు. వైద్యులు, సిబ్బంది అందరం కలి సి గతవారం స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని ఆసుపత్రి లో విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. పరిసరాలను ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఆస్వాదిస్తామని ఆమె తెలిపారు.



తిమ్మారెడ్డికి నివాళి

ప్రజాశక్తి-మైలవరం: అనారోగ్య కారణం వల్ల కుడుముల తిమ్మారెడ్డి (86) విజయవాడలోని ఆస్పత్రిలో గురువారం మరణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు ఖమ్మం జిల్లాలో ఎలక్ట్రికల్ డిఈగా పని చేశారు. రిటైర్ అయ్యాక మైలవరంలోని ఎల్బీఆర్ సీఈ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌గా సేవలందించారు. తిమ్మారెడ్డి మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. స్వగ్రామం అయిన మైలవరం మండలం వెల్వడం గ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



హాబిటాట్స్ 8వ ఎడిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించేందుకు కట్టుబడిన లాభాపేక్ష లేని సంస్థ హాబిటాట్స్ ట్రస్ట్, ది హాబిటాట్స్ ట్రస్ట్ గ్రాంట్స్ తన 8వ ఎడిషన్‌ను ప్రారంభించినట్లు సంస్థ ఇంచార్జి కె. రుషికేశ్ చవాన్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఎడిషన్ ముఖ్యాంశం ది హాబిటాట్స్ ట్రస్ట్ రీసెర్చ్ గ్రాంట్‌ను పరిచయం చేస్తుండగా, ఇది పర్యావరణ పరిరక్షణ, సామాజిక, సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉందని తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 15 నుంచి మార్చి 17 వరకు పంపించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫైనల్స్‌కు చేరుకున్న వారి వివరాలను అక్టోబర్ 2025లో ప్రకటిస్తారు. అని తెలిపారు .ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.. దేశవ్యాప్తంగా పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చేందుకు, ఈ ఏడాది చరిత్రలో అతిపెద్ద ఫండింగ్ సైకిల్ రూ.3.5కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు ది హాబిటాట్స్ ట్రస్ట్ అధిపతి రుషికేష్ చవాన్ తెలిపారు.

జేఈఈ ఫలితాల్లో అన్‌అకాడమీ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వివిధ ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ) మెయిన్ 2025 సెషన్-1 ఫలితాల్లో ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ అన్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారని సంస్థ రీజినల్ హెడ్ సుమిత్ర జైన్ తెలిపారు. బెంజి సర్కిల్ వద్ద గల సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్‌అకాడమీ కి చెందిన 920 కి పైగా విద్యార్థులు 99 పర్సంటైల్ కంటే ఎక్కువ సాధించారన్నారు. ఈ ఫలితాలు తమ అధ్యాపకుల అంకితభావాన్ని, స్టడీ మెటీరియల్ బలాన్ని, మా హైబ్రిడ్ బోధనా విధాన ప్రభావాన్ని తెలియ చెప్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని, తమ విద్యార్థులు జేఈఈ, నీట్, ఇతర పోటీ పరీక్షలలో మంచి ప్రతిభతో రాణిస్తున్నారని చెప్పారు. టాప్ స్కోర్ సాధించిన వాళ్లలో సౌరవ్, ఉజ్వల్ కేసరి, సముద్ర సర్కార్, శ్రీజన్ అగర్వాల్, యశ్ కుమార్ ఉన్నారని తెలిపారు. విజయవాడ సెంటర్ నుంచి 99.49 పర్సంటైల్ పైన మధుసూదన్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, జ్యోతిష్ కుమార్, అపరాజిత దాస్ సత్తా చాటారన్నారు. విశాఖ నగరంలోని అన్ అకాడమీ సెంటర్ మొదటి బ్యాచ్ విద్యార్థులతో పాటు గుంటూరు, కాకినాడలో నూతనంగా ప్రారంభించిన సెంటర్ విద్యార్థులు కూడా మంచి ప్రతిభతో రాణిస్తున్నారని చెప్పారు.


ఆలయానికి ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు జగన్నాధపురం కాలనీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న పాటిమీద దాసాంజనేయ స్వామి దేవాలయానికి దాత ఇన్వర్టర్ వితరణ ఇచ్చారు. దేవాలయం నిర్మాణంలో భాగంగా వెంకటేశ్వరస్వామి పంచ లోహ విగ్రహం నిమిత్తం జవాజి సత్యనా రాయణరావు ధర్మపత్ని కష్ణకుమారి దేవాలయ నిత్య విద్యుత్ దీపాలంకరణ కోసం రూ.17 వేలు విలువ గల ఇన్వర్టర్‌ను విరాళంగా అంద జేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కొల్లిపర సుబ్బా రావు నిర్మాణ కమిటీ సభ్యులు కూరపాటి గోపా ల్ చేతుల మీదుగా ఇన్వర్టర్‌ను ఆలయానికి అందజేశారు.

పవర్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17వ తేదీన చీరాలలో జేఎన్టీయూకే పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 3 రజితాలు, 2 కాంస్యపథకాలు, సాధించారన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ రాజకుమార్, జిమ్ కోచ్ నటరాజ్, పథకాలు సాధించిన విద్యార్థులను కళాశాల హానరరీ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, ప్రెసిడెంట్ జి శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.



ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

విజయవాడ: కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ సిఎస్‌ఆర్ చొరవలో భాగంగా ప్రకాశం జిల్లా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పిసి పల్లికి ఆర్‌ఓ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను అందించింది. సంస్థ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, రీజినల్ బిజినెస్ హెడ్, జనరల్ మేనేజర్ కెఎస్‌ఆర్ చక్రవర్తి ఇతర కంపెనీ అధికారులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్లాంట్‌ను ప్రారంభించారు. విద్యార్థులు తాగునీటి సమస్యతో బాధపడుతున్న పాఠశాలకు వాటర్ ప్లాంట్ను అందించిన కోరమాండల్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కోరమాండల్ నాణ్యమైన ఎరువుల వ్యాపారం చేయడమే కాకుండా సమాజం, రైతులకు మద్దతుగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తోందన్నారు. కోరమాండల్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సేంద్రియ ఎరువులు, రసాయనిక ఎరువులు ఒకదానికొకటి పరిపూరకరమైనవని, రైతులు సమీకృత పోషకాల నిర్వహణకు పూనుకోవాలని, భవిష్యత్ వ్యవసాయానికి భూసారాన్ని పెంపొందించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి సుజాత, జోనల్ మేనేజర్ ఎన్.హరి, డివిజనల్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.మోహన్‌కుమార్, ఎం.సురేష్ రెడ్డి పాల్గొన్నారు.





ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన గడ్డం త్రివేణి, రామచంద్రాపురం గ్రామానికి చెందిన మురికిపూడి సాత్విక్, మల్కాపురం గ్రామానికి చెందిన బలంతు వెంకటరావు, వత్సవాయి మండలం మంగోల్లు గ్రామానికి చెందిన గాలి ఆదిలక్ష్మి, వత్సవాయి మండలం కంభపాడు కు చెందిన సోంపొంగు కనకరత్నంలకు మూడు చక్రాల బండ్లు స్థానిక శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ బండ్లు రావడానికి కృషి చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావుని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గొనె విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సింగం వీర్రాజు పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక ఏఐటీయూసీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏఐటియుసి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక ఉద్యోగుల వేతనాలు చెల్లింపు, పనుల నిర్వహణ బాధ్యత స్థానిక మున్సిపల్ శాఖకే ఉండాలని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని వారు కోరారు. అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.